## కోటి లింగేశ్వర ఆలయానికి విరాళం

వనపర్తి టౌన్, అక్టోబర్ 12: జిల్లాలోని కానాయపల్లి శివారులో ఉన్న కోటి లిం గేశ్వర ఆలయానికి మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కట్టా సుబ్బయ్య నగదు విరా ళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కానాయపల్లి కోటిలింగేశ్వర ఆలయంలో చేపట్టిన కోటి శివలింగాల స్థాపనకు విరాళం అందజేయడం జరిగిందని సుబ్బయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శేఖర్ ఉన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



గుమ్మడంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పెబ్బేరు, అక్టోబర్ 12 : మండలంలోని వనపర్తి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో అయ్యవారిపల్లి గుమ్మడం జెడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలను అరికట్టడంపై సంపూర్ణ అవగాహన కల్పించినట్టు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ వారు గురువారం ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థినులకు బాల్యవివాహాలను ఎలా ఎదుర్కోవాలి, తల్లిదండ్రులకు ఎలా అవగాహన కల్పిం చాలి అనే విషయాలపై పారా లీగల్ వలంటీర్ ప్రకాశ్, అడ్వకేట్ శ్రీవర్ధన్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వనపర్తిఅర్బన్,అక్టోబర్ 12: జిల్లాలోని అధికారులకు ప్రజలకు అందుబాటులో ఉండి సత్వరమే వారి సమస్యలను పరిష్కారించాలని జెడ్పీ ఇంచార్జి సీఈవో రామేరామేశ్వర్‌రెడ్డి అన్నారు.గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంఘా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జెడ్పీటీసీలు,ప్రజా ప్రతినిధులు హజరైరు.అనంతరం గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.కార్యక్రమంలో తదితర గ్రామాల జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



దొడగుంటపల్లిలో పోలింగ్ స్టేషన్ పరిశీలిస్తున్న ఎంపీడీవో

పెద్దమందడి, అక్టోబర్12: మండలంలోని బలిజపల్లి, జంగమయ్య పల్లి, పామిరెడ్డిపల్లి, ముందరి తండా, దొడగుంటపల్లి గ్రామాలలోని పోలింగ్ స్టేషనులను గురువారం ఎంపీడీవో అఫ్జల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని పోలింగ్ స్టేషన్లో దగ్గర అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ దగ్గర ర్యాంపులు, టాయిలెట్లు, విద్యుత్ సౌకర్యం అన్ని ఏర్పాట్లు ఉన్నాయో లేదో చూడడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రబాబు రెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారించాలి

### • కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి అర్బన్,అక్టోబర్ 12: దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున తెలంగాణలో కూడా ఎన్నికల షెడ్యూల్ అమల్లో ఉన్నందున వనపర్తి నియోజకవర్గంలో కూడా వర్తిస్తుందని ఈ విషయంలో బ్యాంకు అధికారులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలయ్యేల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో బ్యాంక్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని బ్యాంక్‌లలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల స్కీమ్‌లకు సంబంధించిన పోస్టర్లను, రాతలు తొలగించాలన్నారు. రాజకీయ నాయకుల చిత్రపటాలు, బ్యాంకుల్లో తొలగించాలని చెప్పారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకుల, అభ్యర్థుల బ్యాంక్ ఖాతాల ఓపెనింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి ఖాతా తెరిచే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా బ్యాంక్ ఖాతాలలో జరిగే లావాదేవిలను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. రూ.10లక్షలకు మించిన లావాదేవీలు ఉంటే సంబంధిత ఇన్‌కం టాక్స్ డిపార్ట్‌మెంట్ కు సమాచారం అందించాలన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని సంబంధిత బ్యాంకుల నగదును చేరవేసే వాహానాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి వాహనికి సంబంధించిన పూర్తి ధ్రువీకరణతో మాత్రమే వాహనాల కదలిక ఉండాలని,నగదు తరలించే వాహనల కదలిక ఉండాలని, నగదు తరలించచే వాహనలలో అనధికారిక వ్యక్తులు ఎవరు కూడా ఉండకూడదని అధికారిక వ్యక్తులు సంబంధిత పత్రాలతో ఐడి కార్డులు ధరించి ఉండాలని ఆదేశించారు.జిల్లాలో ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు తిరుగుతుంటారని ఎవరి వద్దనైనా అనుమానాస్పదంగా రూ. 50 వేలకు మించి ఎలాంటి ఆధారాలు లేకుండా నగదు ఉంటే డబ్బును వారు సీజ్ చేస్తారని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ఎవరి అకౌంటు ద్వారానైనా చిన్న చిన్న మొత్తాలతో అధిక సార్లు లావాదేవిలు జరగడం పదేపదే ఒకే మొత్తంలో ట్రాన్స్‌ఫర్ జరుగుతున్నట్లుయితే వాటిని గుర్తించాలని, ఆన్‌లైన్ పేమెంట్స్, యూపీఐ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో వ్యాపారవేత్తలు,వైన్ షాపులు వంటి వారు భారీ మొత్తంలో డబ్బులు జమ చేస్తుంటారని ప్రతి రోజు జరిగూ లావాదేవిల కన్నా మించి ఏదైనా అనుమానాస్పందగా ఉంటే ఆ నగదుకు సంబంధించిన సరైన ఆధారాలు అడగాలన్నారు.ముఖ్యంగా జిల్లాలో అనుమానాస్పద అకౌంట్లో లావాదేవిలను ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ప్రతి బ్యాంక్ సాయింత్రం కల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రోజువారి లావాదేవిల సమాచారాన్ని అందించాలని బ్యాంకర్లుకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ అమూల్ పవార్, అసిస్టెంట్ లీడ్ బ్యాంక్ సాయికుమార్,తదితర జిల్లాలోని బ్యాంకుల మేనేజర్లు ,అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

వనపర్తి రూరల్ అక్టోబర్ 12: రానున్న ఎన్నికల్లో బాగంగా ఎన్నికల నియమవళిని తుచ తప్పకుండా కేటాయించే పోలింగ్ స్టేషన్‌లను ఇంచార్జీ ఎంపిడివో గురువారం పరిశించారు. మండలంలోని చందపూర్, పెద్ద తండల్లో పర్యంచి పోలింగ్ కేంద్రల్లో నెలకొల్పిందుకు అవసరామైన సౌకర్యలను గుర్తించామని ఇంచార్జీ ఎంపిడివో సుదర్శన్ అన్నారు. ప్రస్తుతం మండలంలో ఎక్కడసమస్యత్మకమైన పోలింగ్ కేంద్రాలు లేవుని అన్నారు. ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాల మేరకు వారి సూచనలు, సలహలతో ఎన్నికల్లో విధులు నిర్వర్తిమన్నారు.

## బైండోవర్‌ను అతిక్రమించిన వ్యక్తికి జరిమానా

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 12: మండలంలోని రుక్కన్నపల్లికి చెందిన గుజ్జుల వీరయ్యపై ఇటీవల తాసీల్దార్ బైండోవర్ విధించారు. బైండోవర్‌ను అతిక్రమించిన గుజ్జుల వీరయ్యకు రూ.10వేల జరిమానాను విధించామని తాసీల్దార్ పాండునాయక్ తెలిపారు. బైండోవర్ కేసులు ఉన్నంతకాలం ఎటువంటి చట్ట వ్యతిరేక పనులు చేయరాదని, చేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసీల్దార్ హెచ్చరించారు.

## స్వగ్రామాలకు బయలుదేరిన విద్యార్థులు



వనపర్తి బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి ఉన్న విద్యార్థులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 12: దసరా పండుగను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు శుక్రవారం నుంచి సెలవులను ప్రకటించారు. ఈనెల 13 నుంచి 25 వరకు దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు విద్యార్థులకు ఏఎస్ 1 (సమ్మెటివ్) పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు తమ గురుకుల, సంక్షేమ హాస్టళ్లు, బీసీ వెల్ఫేర్, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ల నుంచి విద్యార్థులు తమ తల్లిదండ్రులతో సొంత బైక్‌లు, ఆటోలు, బస్సుల్లో తమ గ్రామాలకు తరలివెళ్లారు. విద్యార్థులకు దసరా సెలవుల్లో ప్రధానమైన అంశాలను చదివేలా, రాసేలా, ఇంటి పనిని అప్పగించారు.

# బతుకమ్మ సంబురాలు



మూసాపేట : పోల్కంపల్లిలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

మూసాపేట, అక్టోబర్ 12 : ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు ముగిసి దసరా నవరాత్రి ఉత్సవాల సెలవులు రావడంతో విద్యార్థులు బతుకమ్మలతో ఆడి పాడారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 12 : మండల కేంద్రంతోపాటు, పోన్నకల్, కందూరు, శాఖాపూర్, కాటవరం, రా చాల, పెద్దమునగల్‌చేడ్, బలీదుపల్లి, చిన్నమునగల్‌చేడ్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం విద్యార్థులు బతుకమ్మకు పూజలు నిర్వహించారు. పాఠశాల అవరణలో బతుకమ్మలను ఉంచి విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ బొడ్డెమ్మలు వేశారు. అనంతరం బతుకమ్మలను గంగాదేవికి సమర్పించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సవాయిగూడెంకు బస్సు



బస్సును ప్రారంభిస్తున్న గ్రామస్తులు

వనపర్తి రూరల్ అక్టోబర్ 12: దశాబ్దకాలంగా ఈ గ్రామానికి రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వీరి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొన్ని ఎట్టకేలకు సవాయిగూడెం గ్రామాన్నికి బస్సు సౌకర్యా కల్పించినందుకు డిపో మేనేజర్ శ్రీదేవికి గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... గతంలో బస్సులేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, మరి రాత్రివేళల్లో ఆడవాళ్లకు రవాణా సౌకర్యం లేక ఎన్నో రోజుల కళ సాహకరం అయ్యిందన్నారు. మా గ్రామాన్నికి బస్సుల ఎర్పాటు చేసిన ప్రతి ఒక్కరి ఋణపడి ఉంటామన్నారు. ఆర్‌టీసీలో మరింత సౌకర్యాలు ఉన్నట్లు డిపో సభ్యులు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు



బతుకమ్మలతో రాజపేట పెద్దతండా పాఠశాల విద్యార్థులు

వనపర్తి రూరల్, అక్టోబర్ 12: మండలంలోని రాజపేట పెద్దతండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠాలల్లో గురువారం బతుకమ్మ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అందమైన బతుకమ్మతను అమ్చారు. నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాద్యాయురాలు మాట్లాడుతూ... ప్రభుత్వం పాఠశాలలకు దసరా పండగ సెలవులు ఇవ్వడంతో పాఠశాల చివరి రోజున బతుకమ్మ పండగాను నిర్వహించడం జరిందన్నారు. అనంతరం విదార్థులు, విద్యార్థీనీలు బతుకమ్మలను భావి వేసి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయుడు హరిప్రపాద్, ఉపాద్యాయులు తిరుపతయ్య, పలువురు పాల్గొన్నారు.